ఉత్తుత్తి ఉచిత బస్సు

సీఎం గారూ... సంక్రాంతి పాయే... మొన్న ఉగాది కూడా పాయే.. మరి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ఇంకెప్పుడు అమలు చేస్తారో చెప్పాలని మహిళలు కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం.. ఆర్టీసీ బస్సులో ఎక్కి ఎక్కడికైనా వెళ్లొచ్చు... అంటూ స్వయానా ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు పుత్తూరులో జరిగిన ప్రసంగాల్లో ఊదరగొట్టారు. అయితే అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా ఉచిత బస్సు అమలును వాయిదాలపై వాయిదాలు వేస్తూ వస్తోంది. త్వరలో ఉచిత బస్సు ప్రయాణం అంటూ రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి సైతం ప్రకటించారు. అయితే కార్యరూపం మాత్రం దాల్చలేదు. కూటమి ప్రభుత్వం తీరు చూస్తుంటే ఇప్పటికీ ఉచిత బస్సు లేనట్టేనని తెలిపోయింది.

–విజయపురం


ఆర్టీసీ బస్సు ఎక్కుతున్న మహిళలు

- పదినెలలు గడుస్తున్నా అమలు కాని ఉచిత బస్సు
- అసహనం వ్యక్తం చేస్తున్న మహిళలు

తెలంగాణ, కర్ణాటకల్లో తక్షణం అమలు

టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచిన సూపర్ సిక్స్ పథకాల్లో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం హామీ ఒకటి. ఉచిత బస్సు పథకంలో మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చు అని టీడీపీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేసి మహిళలతో ఓట్లు వేయించుకున్నారు. అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నా కూటమి ప్రభుత్వం మాత్రం హామీ అమలు చేయడం లేదు. ఓవైపు తెలంగాణ, మరో వైపు కర్ణాటక రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశాయి. అయితే మన రాష్ట్రంలో మాత్రం ఇంత వరకు ఎలాంటి స్పష్టత ఇవ్వలేకపోతోంది.

కాలయాపన

మహిళలకు ఉచిత బస్సు ఆగస్టు 15వ తేదీ నుంచి అని ఒకసారి, సంక్రాంతి అని మరో మారు, దీపావళికి అని, ఉగాదికి పక్కా అని ఇలా కూటమి మంత్రులు, నేతలు ప్రకటనలిస్తూ మహిళలను మభ్యపెడుతూ వస్తున్నారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీల్లో సూపర్ సిక్స్ అమలు చేయాలంటే భయమేస్తోందని స్వయాన అసెంబ్లీలో పేర్కొనడం చూస్తే అసలు అమలు చేస్తారా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

మహిళల ఎదురుచూపు

ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కోసం నియోజకవర్గంలో మహిళలు ఎదురుచూస్తున్నారు. నగరి నియోజకవర్గంలో మొత్తం 2,01,857 మంది ఓటర్లుండగా అందులో 1,03,363 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. వీరంతా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. వీరి ఆశలు నెరవేరడానికి ఇంక ఎన్ని నెలలు ఎదురు చూడాల్సి వస్తుందో తెలియడం లేదు.

హామీ అమలులో జాప్యం తగదు



కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేయడం తగదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఇంతవరకు ఈ హామీపై ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం శోచనీయం.

–సరళ, ఎంపీటీసీ, ఇల్లత్తూరు

వెంటనే అమలు చేయాలి



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి. ఉచిత బస్సు ప్రయాణంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఇచ్చిన హామీని అమలు చేయాల్సిందే. ఓట్ల కోసం ఎన్నికల ముందు హామీ లిచ్చి ఇప్పుడు వాటిని చూస్తే భయమేస్తుందని ముఖ్యమంత్రే చెప్పడం ఆశ్చర్య కలిగిస్తోంది.

–స్టెల్లాదేవి, పుత్తూరు

క్లుప్తంగా

సమస్యల పరిష్కారానికే 'సభ'


మాట్లాడుతున్న ఈఓపీఆర్డీ నాగరత్నమ్మ

కార్వేటినగరం: ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ ధనంజయవర్మ తెలిపారు. సోమవారం పంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఈఓపీఆర్డీ నాగరత్నమ్మ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఇప్పటికే సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి, ఇంటింటికీ పైపులైన్ ద్వారా తాగునీరు అందిస్తున్నామని వివరించారు. అనంతరం ఈఓపీఆర్డీ మాట్లాడుతూ పారిశుద్ధ్య పనుల్లో పంచాయతీ తొలి స్థానంలో ఉందని తెలిపారు.

పరిశుభ్రత అందరి బాధ్యత


పన్నూరు గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ కుమార్

విజయపురం: పరిసరాల–పరిశుభ్రత అందరి బాధ్యత అని పన్నూరు సర్పంచ్ కుమార్ అన్నారు. సోమవారం అంబేడ్కర్ జయంతి పురస్కరించుకొని పంచాయతీ కార్యదర్శి ఉదయ్ పన్నూరు దళితవాడలో గ్రామసభ ఏర్పాటు చేశారు. ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరు చదువుకోవాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉంటామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

నగరి: అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని అగ్నిమాపక కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఫైర్ ఆఫీసర్ డి.సుబ్బరాజు మాట్లాడారు. విచ్చేసిన వారికి అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన ఏర్పరిచారు. 20వ తేదీ వరకు ఈ అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. మెడికల్ సూపరింటెండెంట్ ప్రభావతి అగ్నిప్రమాదాల నివారణకు ముద్రించిన కరపత్రాలను అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కార్తీక్, లీడింగ్ ఫైర్‌మెన్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా తమిళ ఉగాది

నగరి: పట్టణ పరిధిలో తమిళ ఉగాది వేడుకలు సోమవారం వైభవంగా జరిగాయి. కొత్తపేట అగర వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పాలకుండల ఉత్సవం నిర్వహించారు. ఊరేగింపుగా తెచ్చిన పాలతో అమ్మవారికి అభిషేకం చేశారు. బైపాస్ మలుపు వద్ద గల ధర్మశాస్తా అయ్యప్పస్వామి ఆలయంలో తమిళ ఉగాదిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

పుత్తూరు విద్యార్థికి అవార్డు


నగదు బహుమతిని అందజేస్తున్న ప్రిన్సిపల్

పుత్తూరు: ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ఎ.ప్రేమ్‌కుమార్ ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో మెకానికల్–ఆటోమొబైల్ (ఎంఅండ్ఏటీ) గ్రూపులో 977 మార్కులు సాధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేసే షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.గోపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం కళాశాలలో ప్రేమ్‌కుమార్ అభినందన సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ అవార్డును ఈ నెల 15వ తేదీన విజయవాడలో జరిగే కార్యక్రమంలో అందుకోనున్నట్లు తెలిపారు. కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చిన ప్రేమ్‌కుమార్‌కు తనవంతుగా రూ.5 వేలు ప్రోత్సాహక బహుమతిగా అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు పి.ఏకాంబరాచారి, ఎస్.ప్రసాద్, జయప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

వడమాలపేటలో తేలికపాటి వర్షం

వడమాలపేట(విజయపురం): వడమాలపేట మండలంలో సోమవారం తేలికపాటి వర్షం పడింది. ఉదయం నుంచి ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోయారు. ఉన్నట్టుండి వర్షం పడడంతో వాతావరణం చల్లబడి ప్రజలు ఊపిరిపీల్చుకొన్నారు. ఎండిన పంటలకు కొంత ఊరట కలిగింది.

నారాయణస్వామికి సత్కారం


మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామిని సన్మానిస్తున్న నేతలు

వెదురుకుప్పం: మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామిని సోమవారం పలువురు నేతలు ఘనంగా సత్కరించారు. వైఎస్సార్‌సీపీ పొలిటికల్ అడ్వయిజరీ కమిటీలో సభ్యుడిగా స్థానం దక్కించుకున్నందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల మాజీ యువత అధ్యక్షుడు బోడిరెడ్డి నరేష్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రోశయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యుడు మురగయ్య, కృష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్ జగదీష్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మనోజ్ రెడ్డి, మురళీ, విజయభాస్కర్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాజీ మంత్రికి యువత సన్మానం


మాజీమంత్రిని సత్కరిస్తున్న యువరాజ్

నగరి: వైఎస్ఆర్ సీపీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీని పూర్తి స్థాయిలో పునర్ వ్యవస్థీకరించి నియమించిన పీఏసీ మెంబర్లలో మాజీమంత్రి ఆర్కే రోజా నియమితులు కావడంతో యువత విభాగం నేతలు ఆనందం వ్యక్తం చేశారు. సోమవారం పార్టీ నియోజకవర్గ యువత విభాగం అధ్యక్షుడు జి.యువరాజ్ సభ్యులతోపాటు వెళ్లి గజమాలతో ఆమెను సత్కరించారు. ఆయన వెంట శివరాజు, కుమార్, శేఖర్‌రాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.

రాత్రిళ్లు గ్రావెల్ తరలింపు

విజయపురం: మండలంలో రాత్రి పూట అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నారని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. గత వారం రోజులుగా ఓ ప్రైవేటు వ్యక్తి పగలు, రాత్రి తేడా లేకుండా గ్రావెల్ తరలిస్తున్నారని వారు తెలిపారు. రెవెన్యూ అధికారులకు చెప్పినా.. పట్టించుకోవడం లేదన్నారు. దీంతో తమిళనాడుకు చెందిన అక్రమ వ్యాపారులు రాత్రి పూట లారీలతో గ్రావెల్ తరలిస్తున్నారన్నారు. రాత్రి పూట తిరిగే లారీల శబ్దంతో కంటిపై కునుకు లేకుండపోతోందని వాపోతున్నారు. రోజుకి 30పైగా లారీలు తిరుగుతున్నాయని నగరి ఆర్డీవో, తహశీల్దార్‌కు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.


రాత్రి 10 గంటలకు గ్రావెల్ కోసం వెళ్తున్న లారీలు

వైఎస్ఆర్ సీపీ మండల కమిటీల నియామకం

వెదురుకుప్పం/పెనుమూరు/కార్వేటినగరం/ పాలసముద్రం/శ్రీరంగరాజపురం: వైఎస్సార్‌సీపీ మండల కమిటీలను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ వెదురుకుప్పం మండలం అధ్యక్షుడు పద్మనాభరెడ్డి మాట్లాడుతూ కమిటీ ఉపాధ్యక్షులుగా కె. గోవిందయ్య, బి. చిరంజీవిరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా వెంకటేష్, బి. దామోదర్ రెడ్డి, కె.ధనంజయులు, ఎస్. నాగభూషణం, కార్యదర్శులుగా జి.బొజ్జారెడ్డి, కేశవులు, కె. వెంకటేశ్, టి. వెంకట్‌రెడ్డి, ఎస్.వెంకటేశ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎం.చంద్రబాబు, శ్రీను, మనోహర్‌రెడ్డి, పి.వెంకటేశులు, ఎం.రమేష్, కె. మునీంద్ర, టి. మునిరత్నం, మురళీ, ఎస్. క్రాంతి, సుబ్రమణ్యం, ప్రవీణ్‌కుమార్, కే. సోమశేఖర్, ధర్మయ్య, మధుసూదన్‌రావు, ఎం. వెంకటేశ్, ఎస్.రాజా రెడ్డి, కే. వేణు, ఆనందరెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, షణ్ముగరెడ్డి, హరికుమార్ రెడ్డి, ఎం. శంకర్ రెడ్డి, కే. ఎర్రయ్య, ఎం. వెంకటేశ్, జగదీశ్‌రెడ్డి, లోకనాథ, ప్రభాకర్ రెడ్డి, ఎం. మునీంద్ర, చంద్రశేఖర్, ఏ. భాస్కర్ రెడ్డి, చంద్రబాబు, కే. రోశయ్య, ఏ. రాజశేఖర్, కే.ఢిల్లీ ప్రసాద్, ఎం. రఘు నియమితులైనట్లు వెల్లడించారు.

పెనుమూరు: వైఎస్సార్‌సీపీ పెనుమూరు మండల కమిటీ ఉపాధ్యకులుగా నరసింహారెడ్డి, అమర్‌నాథ్, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.వీరభద్ర, వె.శ్రీనివాసులురెడ్డి, వి.నాగరాజన్, హిమాంత్‌రెడ్డి, కార్యదర్శులుగా కిరణ్‌కుమార్‌రెడ్డి, కే.మహేష్, సురేష్, బి.సుందర్‌బాబునాయుడు, పి.వాసుదేవ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జీ.లోకనాథం, కే.సురేష్‌రెడ్డి, జీ.రామూర్తి, కే.ఈశ్వర్‌బాబు, కే. దేవేంద్రరెడ్డి, కే.శ్రీనివాసులు, నూని కృష్ణారెడ్డి, రామయ్య, ఎం. కేశవులురెడ్డి, ఎ.లోకేష్, మురళి, ఎస్.సుధాకర్‌రెడ్డి, వి.హరిఆచారి, భాస్కర్‌రెడ్డి, చిట్టిబాబు, గుణారెడ్డి,కిషోర్, ఢిలీనాయుడు, హరికృష్ణారెడ్డి, లోక, నరసింహారెడ్డి, రవి, షణ్ముగం, వెంకటేష్, నాగరాజ్‌రెడ్డి, రోహిణీప్రసాద్, రవి, పురుషోత్తం, బి.హేమంత్‌కుమార్‌రెడ్డి, బి.కమల్‌నాథ్‌రెడ్డి, పి.భీమేశ్వర్‌రావు నియమితులయ్యారు.

కార్వేటినగరం: వైఎస్సార్‌సీపీ కార్వేటినగరం మండల కమిటీ ఉపాధ్యక్షులుగా ధనశేఖర్‌యాదవ్, పట్టాభిరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.బాబు, మునికుమార్,మణి, కె.రాజ, ఎన్.పురుషోత్తంరాజు, కార్యదర్శులుగా నందగోపాల్, శేఖర్,నిస్సార్ బాషా,ధనశేఖర్, బి.రాము, వి.చరణ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పి.పళణిరెడ్డి, నరేంద్రరెడ్డి, ఆర్ముగం, రాజారాం, జే.పురుషోత్తంరెడ్డి, తిరుమలయ్య, సుదర్శన్‌రాజు, మేకలకుప్పయ్య, ఎస్.ఆనందయ్య, జయరాంరెడ్డి, దేశయ్య, చిరంజీవిరెడ్డి, రుక్మాంగధరెడ్డి, ఎ.ఆర్ముగంరెడ్డి, ఎడ్వర్డ్, నాగరాజు, కందస్వామి, గోపిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి,రాజారాం, లాలు, వెంకటరమణారెడ్డి, సతీష్ నియమితులయ్యారు.

పాలసముద్రం: వైఎస్ఆర్ సీపీ పాలసముద్రం మండల కమిటీ ఉపాధ్యక్షులుగా కె.నరసింహులు, టి. చలయ్య, ప్రధాన కార్యదర్శులుగా బి.ఉమాపతి, బి.దేవేంద్ర, బి.మునిరాజ్, టి.మహేష్ బాబు, కార్యదర్శులుగా టి.ధనపాల్, ఎమ్.లోకేష్, డి.గుణశేఖర్, ఏ.రాజమోహన్, ఎస్.ఆర్ముగం, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సి.యువ, పి.సుబ్రమణి, కె.కేశవరాజు, ఎస్.గోవిందరాజులు శెట్టి, టి.సంజీవ్, జె.పాపయ్య, కె.రాజేంద్ర, సూర్య, పి.నాగరాజులు, వెంకటేశులు, టి.ఎత్తురాజులు, ఎమ్.శ్రీనివాసులు, ఓ.ఆనందయ్య, త్యాగ, టి.మాకయ్య, సి.దొర్రై, ఏ.శేఖర్, ఎస్.జగన్నాథన్, వాసు, వి.దేవరాజు, ఏ.నీలకంఠన్, వి.అనంతయ్య, సి.అరుళ్, సి.వెంకటేష్, ఆర్. పర్గునన్, ఆర్.కృష్ణమూర్తి, టి.బాలకృష్ణన్, ఏ.మూర్తి, టి.చిన్నబ్బ, టి.గణపతిరావ్, సి.అయ్యప్ప, ఎన్.నల్లప్పన్, వై.యోగేశ్వర్, జి.అల్లమందడి, పి.అప్పలరాజ్ నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

శ్రీరంగరాజపురం: వైఎస్ఆర్ సీపీ శ్రీరంగరాజపురం మండల కమిటీ ఉపాధ్యక్షులుగా ప్రసాద్‌రెడ్డి, బాలకృష్ణాయాదవ్,, ప్రధాన కార్యదర్శులుగా జి.హరిప్రసాద్‌రెడ్డి, జీ.ఉమాపతి, ఎం.సురేష్, ఎన్.యోగానందం, కార్యదర్శులుగా ఎం.స్వామినాథం రెడ్డి, డి.సిద్ధయ్య, డిసెంబర్‌శెట్టి, బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్.ఉమాపతి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మనోహర్‌రెడ్డి శాంభశివశెట్టి, కె.అమాసయ్య, కె.మునికృష్ణయ్య, పి.అనిల్‌కుమార్, బి.హిమాల్‌రెడ్డి, బి.సుధాకర్, బి.నారాయణరెడ్డి,ఎం.రాజేంద్రయ్య, కే.సురేంద్రబాబు, ఎన్.అల్లిముత్తు, పి.ఈశ్వర్‌రెడ్డి, కె.దర్‌లిన్, పి.బాలాజీ, ఎ.పారిజాతం, ఎం.రమేష్, ఎ.ఈశ్వరీ, కె.జ్యోతి, ఎ.అల్లయ్య, డి.యశోద, కె.కాంచన, డి.నీలమ్మ, జి.శిరీష, కె.రేవతి నియమితులయ్యారు.

నింద్రలో...

నింద్ర: వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడిగా వేణురాజు, ఉపాధ్యక్షులుగా జి.మునికృష్ణరెడ్డి, చిన్నబ్బ, జనరల్ కార్యదర్శిగా వీరయ్యనాయుడు, నామదేవరెడ్డి, మోహన్, కార్యదర్శులుగా బాబుయాదవ్, ఆనందన్, సుధాకర్, మహేష్, దామోదరనాయుడు, మండల కమిటీ మెంబర్లుగా కె.శివలింగారెడ్డి, మురళిరెడ్డి, అప్పన్, మధురాజు, వేంకటేశులు రెడ్డి, ఎయుమలైఆచారి, బాలాజీని నియమించారు.

పుత్తూరు పట్టణ కమిటీ

పుత్తూరు: మున్సిపాలిటీ ఉపాధ్యక్షులుగా ఎం.ఎ.జయచంద్రన్, కె.మనోహర్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీలుగా ఎన్.గంగయ్యనాయుడు, ఎ.రత్నం, ఓ.మునిరత్నం, సెక్రెటరీలుగా టి.వెంకటయ్య, వి.శివలింగం, నౌషద్, పి.భాస్కరయ్య, ఎస్.ఎలన్‌గోవన్, ఎక్స్‌క్యూటీవ్ మెంబర్లుగా ప్రవీణ్, త్యాగరాజు, కె.వెంకటేష్‌యాదవ్, దాఊద్, కె.వేణుగోపాల్‌రెడ్డి, టి.రాజ, శ్రీనివాసులు(శీను)లను నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

పుత్తూరు మండల కమిటీ

మండల వైస్ ప్రెసిడెంట్స్‌గా వి.గోవిందస్వామినాయుడు, కె.పురుషోత్తం, జనరల్ సెక్రెటరీలుగా బొజ్జయ్య, రాంబత్తయ్య, వీరాస్వామి, సెక్రెటరీలుగా ఎ.వినోద్, మస్తాన్, ఆనంద్, ఎ.నరసింహులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఓబుల్‌రాజు, చక్రవర్తి, టి.సుబ్రమణ్యంరెడ్డి, డి.శివ, సుమ్సన్, ఉదయ్‌కుమార్, పృధ్వీలను నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.





నగరిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఆర్కే రోజా, కార్వేటినగరం పోలీస్ స్టేషన్ వద్ద..


పాలసముద్రం రెవెన్యూ కార్యాలయంలో..

వైఎస్ఆర్ సీపీ కమిటీల నియామకం

నగరి: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నగరి మున్సిపల్, మండల కమిటీలను నియమించారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి సోమవారం ఉత్తర్వులు విడుదల చేశారు. నగరి మున్సిపాలిటీ ఉపాధ్యక్షులుగా మునివేలు, ఏవీ పీతాంబరం, ప్రధాన కార్యదర్శులుగా ఎం.శశికుమార్, ఏఎం తనికాచలం, టీవీ నూర్‌మొహమ్మద్, కార్యదర్శులుగా ఎంఎం లోకనాథం, మేషాక్, ధనపాల్, ఎంజీ చంద్రన్, ఎంజీ షణ్ముగం, కార్యనిర్వాహక సభ్యులుగా వి.చంద్రబాబు, ఎంఎస్ ఉమాపతి, కె.గుడుసాహెబ్, ఎస్. రాజేష్, జె.విజయ్, జీఆర్ గుణశేఖర్, శేఖర్ నియమితులయ్యారు. రూరల్ మండలానికి అధ్యక్షులుగా తిరుమలరెడ్డి, ఉపాధ్యక్షులుగా పళని, గోవర్ధన్, ప్రదాన కార్యదర్శులుగా ఎస్.ఆనందరెడ్డి, జగదీష్‌రెడ్డి, పురుషోత్తం, కార్యదర్శులుగా శేఖర్, మస్తాన్, దేవరాజులురెడ్డి, రామచంద్రారెడ్డి, బాలాజి, కార్యనిర్వాహక సభ్యులుగా కృష్ణయ్య, సురేష్, భాస్కర్, దేవమందడి, కె.మధు, జ్ఞాన, మురగయ్య నియమితులయ్యారు.

విజయపురం

విజయపురం: విజయపురం మండలం వైస్ ప్రెసిడెంట్ డి.సతీస్‌యాదవ్, ఎ.గోవిందరాజు, జనరల్ సెక్రటరీ కె.పరంధామ్‌యాదవ్, బి.సురేష్, ఎస్ రమేష్, సెక్రటరీ కె.శేషాద్రి, వి.రమేష్, హెచ్.కుమార్(దిలీప్), ఆర్.అంగముత్తు, డి.రవివర్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సి.గిరిబాబు, వెంకటేశన్, ఎస్.విష్ణు, ఎస్.నాగేంద్ర, పీవీ. చెల్లప్ప, జి. బాబు, పి. పరంధామన్.

వడమాలపేట...

వడమాలపేట మండలం వైస్ ప్రెసిడెంట్‌లు ఎం.రమేష్‌రాజు, ఎం.రాజేంద్ర, జనరల్ సెక్రటరీలు ఐ.మునిశేఖర్, నాగరాజునాయుడు, ఉమా మాహేశ్వరి, సెక్రటరీ వి.సుబ్రమణ్యం రాజు, ఐరాగరెడ్డి, వి.బాల్యకృష్ణయ్య, కె.పృధ్వీ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ కె.రవికుమార్ రాజు, కె.బాబు రెడ్డి, బి.వెంకట రెడ్డి, ఎం.రమేష్‌బాబు, నాని, బట్టయ్య, ఎం.సునీల్‌రెడ్డి నియమితులయ్యారు.

చిరస్మరణీయులు బాబా సాహెబ్

- ఘనంగా అంబేడ్కర్ జయంతి
- నివాళులర్పించిన నేతలు, అధికారులు

నగరి: అందరికీ స్ఫూర్తిప్రదాత బీఆర్ అంబేడ్కర్ అని మాజీ మంత్రి ఆర్కే రోజా అన్నారు. సోమవారం బస్టాండు ప్రాంగణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలదండలు వేసి, కొబ్బరికాయలు కొట్టి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమానత్వమే తన మతంగా, మానవత్వమే తన కులంగా ఆవిర్భవించిన సామాజిక తాత్వికుడు అంబేడ్కర్ అన్నారు. మండల కన్వీనర్ రమేష్‌రెడ్డి, బీడీ భాస్కర్, కన్నియప్పన్, గోపాల్‌రెడ్డి, ఇంద్రయ్య, మురుగయ్య, బుజ్జిరెడ్డి, కృష్ణమూర్తి, సలీం, గోవర్ధన్, ఎల్లప్పరెడ్డి, అముద, శశికళ, వరలక్ష్మి, ఎన్‌సీ ఆనంద్ కుమార్, హరి, ధనపాల్‌రెడ్డి, దస్తగిర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఆలిండియా అంబేడ్కర్ యువజన సేవా సంఘం వారు కొండచుట్టు మండపం వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలదండలు వేసి పూజలు చేసి నివాళులర్పించారు. గోవిందస్వామి పాల్గొన్నారు. అఖిలపక్ష నేతలు జేబీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పవర్ రామచంద్రన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ ఛైర్మన్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బీఎస్పీ నగరి నియోజకవర్గ ఇన్‌చార్జి నాగూర్, నాయకులు రామూర్తి, మోహన్, ఖాదర్, సెల్వం, మణి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీఐ హనుమంతప్ప పాల్గొన్నారు. అలాగే గాండ్లమిట్ట కూడలిలో కార్వేటినగరం పెద్ద దళితవాడ యువకులు భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. టీకేఎం పేట, పాదిరికుప్పం, గోపిశెట్టిపల్లి గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ క్రమంలోనే పీహెచ్‌డబ్ల్యూ యువత ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటం ఊరేగించారు.


విజయపురంలో నివాళి కార్యక్రమం

పెనుమూరు(కార్వేటినగరం): ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి , జిల్లా కార్యవర్గ సభ్యులు దూదిమోహన్, సుధాకర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు ఉమాపతి, ఆర్య వైశ్య అధ్యక్షుడు మోహన్, బీసీసెల్ నేత లక్ష్మీపతి తదితరులు నివాళులర్పించారు.

తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో..

అంబేడ్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ సురేష్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు దొరస్వామి, గోవిందరెడ్డి, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, నరసింగారెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, విశ్వనాథం పాల్గొన్నారు.

పాలసముద్రం: స్థానిక దళితవాడలో అంబేడ్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తులసీయాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్, సర్పంచ్ అయ్యప్ప పాల్గొన్నారు. సింహరాజుపురంలో సర్పంచ్ భాస్కర్ రెడ్డి, నేతలు నల్లప్పన్ వడివేలు, శ్రీనివాసన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. సర్పంచులు గాలి మహేష్ బాబు, అనురేఖ, లిల్లీ, శోభ, నరసింహరాజు, అయ్యప్పన్ నివాళులర్పించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ నరసింహులు పుష్పాంజలి ఘటించారు.

శ్రీరంగరాజపురం: మండలంలోని పెద్దతయ్యూరు, 49కొత్తపల్లిమిట్ట, ఎస్ఆర్ పురం, పిళ్లారికుప్పం, లక్ష్మీపురం, ముద్దుకుప్పం, వెంకటాపురం, మంగుట, తయ్యూరు, మెదవాడ, ఏఎంపురం, పాతపాళ్యం, క్షీరసముద్రం, పుల్లూరు గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు.

గంగాధర నెల్లూరు: స్థానిక బస్టాండ్ కూడలి వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అన్నదానం చేపట్టారు. అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నాగరాజ్ , జగదీష్ బాబు, విష్ణు, వరప్రసాద్, వెంకటేష్, సురేష్ ,ప్రతాప్, రాజా ,బోసు, ఉదయ్ పాల్గొన్నారు.

వెదురుకుప్పం: వైఎస్సార్‌సీపీ నేతలు భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. దేవళంపేటలో సర్పంచ్ గోవిందయ్య ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. ఎంపీపీ నాగరాణి, జెడ్పీటీసీ సభ్యుడు సుకుమార్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రామయ్య, ఎంపీటీసీ సభ్యుడు భాస్కర్, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు శివాజీ, దళిత నేతలు భూపాలయ్య, పొన్నయ్య పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి

నగరి: స్థానిక డీఎస్పీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని డీఎస్పీ సయ్యద్ అబ్దుల్ అజీజ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నింద్రలో..

నింద్ర: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జగనన్న కాలనీలోని అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద విగ్రహానికి కూడా పూల మాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ దీప, వైస్ ఎంపీపీ శుభ, ఎస్సీ సెల్ కార్యదర్శి శ్యామ్‌లాల్, అనిల్, సర్పంచ్ బాబురెడ్డి, వేణురాజు, సత్యరాజ్, మునిరాజ్, చార్లీ, సంపత్, మురళి పాల్గొన్నారు.

ఆదర్శనీయం.. అంబేడ్కర్ ఆశయం

వడమాలపేట (విజయపురం): అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆదర్శనీయులని మాజీ మంత్రి ఆర్కే రోజా అన్నారు. సోమవారం వడమాలపేట బస్టాండు ఆవరణంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ జయంతి వేడుకలకు ఆమె హాజరయ్యారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి ఉన్నత స్థానాలకు ఎదిగి రాజ్యాంగాన్ని రచించి దేశానికి బహుమతిగా అందించిన నేత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అన్నారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

విజయపురంలో..

పన్నూరు సబ్‌స్టేషన్ ఆవరణంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగింది. వైఎస్ఆర్ సీపీ కన్వీనర్ శివరాజు ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి, కేట్ కట్ చేసి సంబరాలు చేసుకొన్నారు. అలాగే పన్నూరు, ఇల్లత్తూరు, విజయపురం, మహారాజపురం, మాధవరం, ఆలపాకం గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిగింది. ఈ కార్యక్రమంలో కుమార్, నార్పరాజు, కుమార్‌రెడ్డి, శేఖర్‌రాజు, జిల్లుదాస్ తదితరులు పాల్గొన్నారు.